

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం
విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఇఇ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. రాజానగరం మండలం కలవచర్ల, సీతారామపురం, మోరంపూడి హైవే నిర్మాణ పనుల నిమిత్తం మోరంపూడి, సాయి నగర్, అరవింద్ నగర్, గాదాలమ్మ నగర్, హుకుంపేట, మీనాక్షి లేఔట్, హనుమాన్ నగర్, వెంకటగిరి-2, హుకుంపేట ఎస్‌సి పేట, జైహింద్ నగర్ ప్రాంతాలు, పి అండ్ టి కాలనీ , 5 నెంబర్ బస్‌స్టాండ్, కోరుకొండ రోడ్డు, రాజా థియేటర్, క్వారీ సెంటర్ ఏరియా, టివి.రోడ్ ఏరియా, కొంతమూరు ఏరియా, భవానిపురం ఏరియా, రామదాస్‌పేట ఏరియా, పనసచెట్టు సెంటర్, సంజీవ్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ సాధ్యమేనా..!

- వైద్యఆరోగ్య శాఖలో వేధిస్తున్న సిబ్బంది కొరత
- ప్రభుత్వ జిఒ ప్రకారం 14 మంది ఉండాల్సిందే



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఫ్యామిలీ ఫిజీషియన్ అమలు సాధ్యమేనా. అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం చేసినప్పుడే ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం విజయవంతం అవుతుంది. త్వరలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పని చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే గ్రామాల్లో రేయింబవళ్ల ఆరోగ్య కేంద్రాలను తెరచి ఉంచాలని ఆదేశాలు జారీ చేసి ఈ మేరకు మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే సిబ్బంది కొరత వెంటాడుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను పట్టించుకోకుండా అమలుకు శ్రీకారం చుట్టడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**క్షేత్రస్థాయిలో సమస్యలు**

జిల్లాలో 32 ఆరోగ్య కేంద్రాలున్నాయి. అందులో 14 ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పని చేస్తున్నాయి. ఇక్కడ నైట్ వాచ్‌మెన్, ఆయాలతో సహా విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన పిహెచ్‌సిలు 24 గంటలు సేవలందించేలా త్వరలో చర్యలు తీసుకోనున్నట్టు సంబంధిత అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇదే ఇప్పుడు ఆందోళనకు గురి చేస్తోంది. సరిపడే సిబ్బంది లేకుండా అమలు చేస్తే రాత్రి వేళల్లో విధులు నిర్వహించడం కష్టతరమవుతుందని గుబులు చెందుతున్నారు. ఆస్పత్రుల సమీపంలో మద్యం దుకాణాలు ఉండకూడదు. కొన్ని చోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమీపంలోనే మద్యం షాపులు ఉన్నాయి. దీనివల్ల రాత్రి వేళల్లో విధులు నిర్వహించేందుకు కష్టమన్న భయాందోళన మహిళా సిబ్బందిలో నెలకొంది. ప్రతి ఆరోగ్య కేంద్రం 24 గంటలు అందుబాటులో ఉండాలంటే తప్పనిసరిగా నైట్ వాచ్‌మెన్ ఉండాలి. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందే తప్ప చర్యలు తీసుకోవడంలో విఫలమైంది.

**వేధిస్తున్న సిబ్బంది కొరత**

ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అమలు చేయాలంటే ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ తగినంత సిబ్బంది ఉన్నప్పుడే సాధ్యపడుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా 143 జిఒ విడుదల చేశారు. దీనిప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులతో సహా 14 మంది సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఈ పోస్టుల్లో మెడికల్ ఆఫీసర్లు -2, స్టాఫ్ నర్సులు-3, ఫార్మాసిస్ట్-1, ల్యాబ్ టెక్నీషియన్-1, సిహెచ్‌ఒ/పిహెచ్‌ఎన్-1, ఎంపిహెచ్‌ఎస్-2, ఎంపిహెచ్ ఈఎఒ/హెచ్‌ఇ -1, ఎల్‌డీ కంప్యూటర్ ఆపరేటర్/యుడిసి -1, ఎఫ్‌ఎన్‌ఓ/ఎంఎన్‌ఓ -1, నైట్ వాచ్‌మెన్/ అటెండర్ -1 చొప్పున ఉండాలి. అయితే ప్రతి పిహెచ్‌సికి ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను మాత్రమే నియమించారు. ప్రస్తుతం ప్రతి కేంద్రంలోను ఆరుగురు నుంచి ఏడుగురు వైద్య సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.

**వైద్యులలోనూ సర్దుబాటే..**

ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ సర్దుబాటు ధోరణిని అవలంబిస్తోంది. ఇటీవలే విద్యాశాఖలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. కొత్తగా భర్తీ చేయకుండా ఉన్నవారినే వేరే ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చారు. అదే విధానాన్ని వైద్య శాఖలోనూ అనుసరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. స్టాఫ్ నర్సులతో పాటు, ఇతర సిబ్బందిని గుర్తించి అన్ని ఆరోగ్యకేంద్రాలకు సర్దుబాటు చేయాలని భావిస్తున్నారు. అలా అయినా సిబ్బంది కొరత వెంటాడుతోంది. క్షేత్రస్థాయి సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఉత్సాహం చూపిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి.

### వైద్య సిబ్బంది కొరత లేదు

జిల్లాలో 18 మండలాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం అమలు చేస్తున్నాము. దీనికోసం 18 వాహనాలు (104)లు వినియోగిస్తున్నాము. ప్రతి రోజూ ప్రతి వాహనం వద్ద 100 నుంచి 200 వరకూ ఒపి వస్తోంది. వైద్యశాఖలో ఖాళీపోస్టుల భర్తీ జరుగుతోంది. ప్రభుత్వ జిఒ ప్రకారం ప్రాథమిక వైద్యశాలలకు సిబ్బంది వెళ్లినా ఇబ్బందులు లేవు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాము.

**- డాక్టర్ వరలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ, తూర్పు గోదావరి జిల్లా.**

# స్త్రీలు, పిల్లల ఆరోగ్య రక్షణకు చర్యలు



టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం
జిల్లా పరిధిలో మహిళల, పిల్లల సమగ్ర ఆరోగ్య పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, పౌర సేవలు, జిజిఎంపి పనులు, మహిళా స్త్రీ సంక్షేమం తదితర అంశాలపై అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచికలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిపై కలెక్టర్ మాధవీలత వివరాలు తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు పోస్టులు 13, అంగన్వాడీ సహాయకుల పోస్టులు 14 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. వాటి భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 8,571 పైగా గర్భిణులు ఉండగా వారిలో రక్త హీనత గల 1,645 మందిని గుర్తించినట్టు చెప్పారు. వారిలో ప్రభుత్వ పరంగా సేవలు పొందేందుకు 1,634 మంది సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. కొద్దిపాటి లక్షణాలు ఉన్నవారు 1,429, మధ్యస్థ లక్షణాలు ఉన్నవారు 216 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలు 3,281 మంది, కుంగి పోయిన వారు 5,570 మంది ఉండగా వారిలో 6,776 మందికి వైయస్‌ఆర్ ప్రత్యేక పౌష్టి కాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ కానుక కింద 566 దరఖాస్తులు, ఇంటి స్థలం కోసం 20, రేషన్ కార్డులు కోసం 1,789, సమీకత ధ్రువపత్రాలు కోసం 2,112, ఆదాయ ధృవపత్రాలకు 1,488, మ్యూటేషన్ కోసం 786 దరఖాస్తులు పరిశీలన దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. జిజిఎంపి కింద 1,071 సమస్యలు గుర్తించగలిగితే వాటిలో 1,030కి సంబంధించి పరిపాలన ఆమోదం ఇచ్చినట్టు తెలిపారు. 6వ విడత జగనన్న తోడు కింద పట్టణ పరిధిలో 4,369, గ్రామీణ ప్రాంతాల్లో 1,9078 మంది లబ్ధిదారుల లక్ష్యం దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నట్టు మాధవీలత తెలిపారు. జిల్లాలో 77 ఆధార్ నమోదు కేంద్రాల్లో 58 ఆధార్ నవీకరణ చేపట్టినట్టు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఒ కె.ప్రకాశరావు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.వేంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కె.జ్యోతి, డిఎల్‌డిఒ పి.వీణా దేవి, వి.శాంతమణి, ఆర్‌డబ్ల్యుఎస్ బాల శంకర్ రావు, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.ప్రియాంక, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ వసుంధర పాల్గొన్నారు.

# అంధ విద్యార్థులను రోడ్డున పడేస్తారా..



దీక్షలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా ఇప్పటికిప్పుడు అర్థాంతరంగా జియోన్ అంధుల పాఠశాలను తరలిస్తే చూస్తూ ఊరుకునేది లేదని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, కాంగ్రెస్ నాయకుడు బోడా వెంకట్ హెచ్చరించారు. జియోన్ అంధ విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరం వద్ద గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి మాట్లాడారు. మెడికల్ కాలేజీకి తాము వ్యతిరేకం కాదని, కాని అంధ విద్యార్థులను రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు. అంధ విద్యార్థులపై ప్రతాపం చూపించాలనుకోవడం ఎంపీ మార్గాని భరత్‌కు తగదని హితవు పలికారు. కందుల దుర్గేష్ మాట్లాడుతూ అంధ విద్యార్థులను రాత్రికి రాత్రి రోడ్డున పడేయాలనుకుంటున్న ప్రభుత్వ విధానాలను తామంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. టిడిపి నాయకులు దుత్తరపు గంగాధర్, కె.శ్యామల, ఆకుల విజయభారతి, కానేటి ప్రభుదాస్, షేక్ మదీనా సాహెబ్, జనసేన పార్టీ, కాంగ్రెస్ పార్టీ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ డెలివరీ వర్కర్స్ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

ప్రజాశక్తి-నిడదవోలు
నిడదవోలు విజయ దుర్గా హెచ్‌సి గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో యర్రా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జువ్వల రాంబాబు మాట్లాడుతూ గ్యాస్ వర్కర్స్‌కు రక్షణ సౌకర్యాలు, పరికరాలు యాజమాన్యాలు తప్పకుండా ఏర్పాటు చెయ్యాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా జువ్వల రాంబాబు, అధ్యక్షునిగా ఎండి.రసూల్ ఖాన్, ఉపాధ్యక్షునిగా కె.లక్ష్మణరావు, కార్యదర్శిగా జైనే వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కెవి.సత్యనారాయణ కమిటీ సభ్యులుగా యాళ్ల రామకృష్ణ, కె.దుర్గారావు, సిహెచ్.కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాఘవ, శ్రీరామ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆర్ఎంసి కప్ పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులకు ఆర్ఎంసికప్-2023 పేరిట నేటి నుంచి ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు ఆర్ట్స్ కాలేజీలో ప్రారంభోత్సవం చేస్తారు. క్రికెట్, వాలీబాల్, ట్రైబల్, కబడ్డీ, రన్నింగ్, షాట్ పుట్, జావలిన్ త్రో, చెస్, క్యారమ్స్ తదితర పోటీలు మహిళలకు, పురుషులకు విడిగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొంటారు.

## అన్నపూర్ణమ్మ పేటలో ఆర్‌ఒబి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం
నగరం అన్నపూర్ణమ్మ పేటలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఒబి) నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడ లెవెల్ క్రాసింగ్ గేట్ వద్ద నిత్యం వందలాది మంది గేటు దాటుతున్నారని, ఆర్‌ఒబి నిర్మించాలని వైసిపి పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రికి చేసిన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన ఎంపీ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ఇతర రైల్వే ఇంజినీర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వమే ఖర్చులు భరిస్తుందన్నారు. ఈ వారంలోనే నివేదిక పైకి పంపనున్నట్టు అధికారులు తెలిపారు.

## నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్
కొవ్వూరు ఆర్‌టిసి డిపోలో శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ వైవివిఎస్.కుమార్ తెలిపారు. కొవ్వూరు, పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలు, సూచనలను 9100954631 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాల్సిందిగా ఆయన కోరారు. సాయంత్రం 4 గంటల నుండి 4.30 వరకూ ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## నేడు ఏడు గ్రామాల్లో విద్యుత్ కోత

ప్రజాశక్తి-తాళ్లపూడి
మండలంలోని ప్రక్కిలంక సబ్ స్టేషన్‌లో టౌన్ ఫీడర్, అన్నదేవరపేట సబ్ స్టేషన్ పరిధిలో 33 లైన్స్ మరమ్మతుల కారణంగా శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు. తాళ్లపూడి, వేగేశ్వరపురం, ప్రక్కిలంక, పైడిమెట్ట, కుక్కునూరు, అన్నదేవరపేట, సూరయ్యపేటలో విద్యుత్ కోత ఉంటుందన్నారు. రైతులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## 28న గోకవరం మండల సమావేశం

ప్రజాశక్తి-గోకవరం
ఈ నెల 28న గోకవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎస్ఎస్.శ్రీనివాస్‌దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొంటారన్నారు. ఉదయం10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో వివిధ గ్రామాల్లోని సమస్యల గురించి చర్చిస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తప్పని సరిగా హాజరుకావాలని కోరారు.


# కుంటుపడుతున్న రాష్ట్రాభివృద్ధి



నల్లజర్లలో కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటరాజు

ప్రజాశక్తి-నల్లజర్ల, నిడదవోలు, పెరవలి
రాష్ట్రంలో రాక్షస పాలనతో అభివృద్ధి కుంటుపడిందని టిడిపి గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గురువారం అనంతపల్లిలో పార్టీ మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యాక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపి పాలన ఎలా ఉందో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, కూచిపూడి ఉదయ భాస్కరరావు, రాజా సూరిబాబు రాజు, జమ్ముల వీర వెంకట సతీష్, ఎలమాటి శ్రీనివాసరావు, పసుమర్తి సతీష్, యద్దనపూడి బ్రహ్మరాజు, బేతిన సత్యనారాయణ, మద్దిపాటి సుబ్బారావు పాల్గొన్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలతో రాష్ట్రాభివద్ధి కుంటు పడుతోందని మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు అన్నారు. గురువారం శింగవరంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగన సూర్యారావు, మండల ప్రధాన కార్యదర్శి పంచదార దుర్గా ప్రసాద్, పెన్మత్స ఆంజనేయరాజు, ప్రవీణ్ వర్మ, ఆతుకూరి సూర్యారావు, జమ్ము సత్యనారాయణ, పత్తిక మోహన్ బాబు, గుణ్ణంపల్లి వెంకట దాసు పాల్గొన్నారు. పెరవలిలో టిడిపి నేతలు ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సలాది కష్ణమూర్తి, బొడ్డు రామాంజనేయులు, నసుబోలు రాధాకృష్ణ, తులపాకు నాగరాజు, పేర్ల నాగులు, ముసునూరి భద్రం, తలపాకుల సత్తిబాబు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు ప్రమాద బీమా కల్పించాలి



సాయం అందిస్తున్న విలేకరులు

ప్రజాశక్తి-గోపాలపురం
ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రికా విలేకరులకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని గోపాలపురం ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆబోతు అనిల్ కుమార్ కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొయ్యలగూడెం మండలం గవరవరానికి చెందిన తప్పెట్ల శ్రీనివాస్‌ను గురువారం పరామర్శించి రూ.పది వేల సాయం అందించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ. పాత్రికేయ వత్తిని కార్మిక చట్టం పరిధిలోకి తీసుకొచ్చి గౌరవ వేతనం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, దాసరి రామారావు, కార్యదర్శి జంగా వెంకటరామిరెడ్డి, సహాయ కార్యదర్శి సిర్రా కపారావు, కోశాధికారి తిగిరిపల్లి గాబ్రియేలు, సభ్యులు ఎం.హరికృష్ణ, కొడమంచిలి మాణిక్యం, జానపాటి రత్నకిషోర్, పాముల తిరుపతిరావు పాల్గొన్నారు.

# యువత సేవా స్ఫూర్తి అభినందనీయం




వైద్యులను సత్కరిస్తున్న నర్సరీ యాజమాన్యం

ప్రజాశక్తి-కడియం
యువత సేవా స్ఫూర్తిని కలిగి, సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ అన్నారు. కడియపులంక సత్యదేవా నర్సరీ యువరైతు పుల్లా రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం నర్సరీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రికి చెందిన పలువురు వైద్యులు సేవలందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులను నర్సరీ యాజమాన్యం తరపున దుర్గేష్ ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్గాని అమ్మాణి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ పుల్లా రామారావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, వైస్ ఎంపిపి పంతం గణపతి, ఉపసర్పంచ్ పాటంశెట్టి రాంజీ, బోడపాటి రాజేశ్వరి, పుల్లా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



గోవింద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న చందన

## గోవింద్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-కడియం
కోవిడ్ సమయంలో మనం సేవా ట్రస్ట్ ద్వారా వనుం గోవింద్ చేసిన సేవలు మరవలేనివని రూరల్ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వరావు అన్నారు. ఇటీవల మరణించిన గోవింద్ కుటుంబాన్ని చందన గురువారం కడియంలో పరామర్శించారు. ఈ సందర్భంగా గోవింద్ మతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మనం సేవా ట్రస్ట్ ద్వారా గోవిందు ఎన్నో మంచి పనులు చేశారని విన్నానని, యువత ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పరామర్శించిన వారిలో వనుం సూరిబాబు, మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, శాఖ పట్టాభి, గుత్తుల వాసు, శాఖా సురేష్, గుత్తుల రమేష్, సర్కార్ బాషా ఉన్నారు.

## 25, 26న ఇఫ్టూ సభలు

ప్రజాశక్తి-నిడదవోలు
ఐఎఫ్‌టియు (ఇఫ్టు) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం నాయకుడు తీపర్తి వీర్రాజు కోరారు. యర్నగూడెం రోడ్డులోని ఇఫ్టు స్థూపం వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో శ్రీకాకుళంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కోనేటి మల్లేశ్వర రావు, పిచ్చా సూర్యకిరణ్, ప్రకాశం, బంకపల్లి నాగేశ్వరరావు, సోమరాజు, సూర్యనారాయణ, ఖండవల్లి గోపి, ర్యాలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ పూర్తికి కార్యాచరణ



సమీక్షలో పాల్గొన్న కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
జగనన్న భూ రక్షా, భూహక్కు పథకం కింద జిల్లాలో చేపడుతున్న సర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్, ఇతర అధికారులు, సిసిఎల్‌ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, కమిషనర్ సిద్ధార్థ జైన్ అమరావతి నుంచి సర్వేపై సమీక్ష నిర్వహించారు. సాయిప్రసాద్ మాట్లాడుతూ రీసర్వే కార్యక్రమంలో భాగంగా తొలి దశ ఫైనల్ ఆర్‌ఒఆర్, డిఎల్‌ఆర్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా భూ హక్కు పత్రాలు పరిశీలించి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రెండో దశకు చెందిన 2000 గ్రామాలకు రీ సర్వేలో చేపట్టాల్సిన పనులపై లక్ష్యాలను సాధించడానికి అవసరమైన ప్రణాళిక ప్రకారం అడుగులు వేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ భూ సమగ్ర సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలో 269 పంచాయతీల పరిధిలో 231 గ్రామాల్లో గ్రౌండ్ కంట్రోలింగ్ పాయింట్స్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన 38 గ్రామాల్లో పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒలు ఎస్.మల్లి బాబు, ఎ.చైత్రవర్షిణి, సర్వే అధికారి పి. లక్ష్మణరావు పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'




ఎన్నికలప్పుడు.. మన మద్దతు కావాలి..
ఆ తర్వాత మనకెవ్వరూ మద్దతు ఇవ్వర్రా..!!



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# తపాలా ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం
అశాస్త్రీయమైన టార్గెట్స్‌కు వ్యతిరేకంగా వచ్చే నెల 9న విజయవాడ పోస్టల్ సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రాజమహేంద్రవరం తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి బి.కొండబాబు తెలిపారు. రాష్ట్ర ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు అశాస్త్రీయమైన టార్గెట్ల పేరుతో అధికారుల వేధింపులను వ్యతిరేకిస్తూ రాజమండ్రి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నాలుగో రోజు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అధికారుల వత్తిడి వల్ల మచిలీపట్నం తపాలా డివిజన్‌లో ఒక తపాలా ఉద్యోగి మరణం చారని తెలిపారు. తపాలా శాఖ ఉన్నతికి ప్రతి ఉద్యోగి కషి చేస్తున్నారని కానీ అధికారులు బెదిరించే ధోరణితో ఆచరణ సాధ్యం కాని లక్ష్యాలు విధిస్తున్నారు ఆయన విమర్శించారు.

## నేరాలు ఘోరాలు

### ఆర్‌టిసి బస్సులపై రాళ్లతో దాడి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక రాజా రామ్మోహన్ రాయ్ పార్కు వద్ద గురువారం తుని నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్‌టిసి బస్సులపై గుర్తుతెలియని వ్యక్తి రాళ్లతో దాడి చేశాడు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్, కండెక్టర్, ప్రయాణికులు అతనిని వెంబడించగా పరారయ్యాడు. జరిగిన సంఘటన పై ఆర్‌టిసి సిబ్బంది పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. దగ్గర లోని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు అతని ఫోటోను విడుదల చేశారు. అతని వివరాలు తెలిసిన వారు పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన లో కాని, పిఠాపురం సర్కిల్ కార్యాలయంలో కానీ సమాచారం ఇవ్వాలని సిఐ వైఆర్‌కె శ్రీనివాసరావు కోరారు.

### నాటు తుపాకీతో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట

గోవిందపురం గ్రామ శివారున నాటు తుపాకీతో పక్షులను వేటాడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. వారిని గురువారం ఉదయం పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా పెద్దాపురం మెజిస్ట్రేట్ వారు వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్టు విద్యాసాగర్ తెలిపారు.

### 28 టన్నుల బియ్యంతో లారీ అదృశ్యం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోకవర్గ పరిధిలోని అడివిపొలం గ్రామంలోని గాయత్రి రైస్ మిల్ నుంచి ఈ నెల 2వ తేదీన ఉప్పుడుబియ్యం లోడుతో కేరళరాష్ట్రానికి బయలుదేరిన లారీ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. 28 టన్నుల ఉప్పుడు బియ్యం లోడుతో బయలుదేరిన లారీ 6వ తేదీకి కేరళ చేరుకోవాల్సివుందని అయితే అది అదశ్యమయ్యిందన్నారు. అదేవిధంగా డ్రైవర్, క్లీనర్ మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయని రైస్మిల్లు యజమాని చౌదరి ఈ నెల 15న యానాం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. దీంతో క్రైమ్ టీమ్‌తో ఎస్ఐ కట్టా సుబ్బరాజు కేరళ ప్రాంతానికి బయలుదేరి వెళ్లారని కేరళలో ఒక ప్రాంతంలో ఖాళీ లారీ ఉన్నట్లు తెలిసిందని తెలిపారు. మిగిలిన సమాచారం రావాల్సి వుందని అన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రూరల్ మండలం కామనగరువు అబ్బిరెడ్డి కాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మినీ లారీ ఢీకొనడంతో గురువారం ఒక వ్యక్తి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేటకు చెందిన అద్దంకి సాయిసురేష్, మహిపాల ప్రేమ్ కుమార్, మెర్ల ఆది గంగరాజు, ఆదిమూలం సాయిబాబు బుధవారం ముమ్మిడివరం మండలం గేదెల్లంకలో ఒక వివాహ షూటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. షూటింగ్ పూర్తిచేసుకుని అద్దంకి సాయి సురేష్, ఆదిమూలం సాయిబాబు బైకుపై అమలాపురం వైపు బయలు దేరారు. వారి బైకు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపానికి వచ్చేసరికి మినీలారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయిబాబు మృతి చెందాడు. సాయి సురేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# హోరా హోరీగా క్వార్టర్ ఫైనల్స్

**-సెమీస్‌కు జార్ఖండ్, హర్యానా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్**
**- 25న సెమీస్, 26న ఫైనల్**

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్

కాకినాడ క్రీడా ప్రాధికారిక సంస్థ మైదానంలో 13వ హాకీ జాతీయ సీనియర్ మహిళ హాకీ పోటీలు గురువారం ఉత్కంఠ భరితంగా సాగాయి. బుధవారం ముగిసిన లీగులతో క్వార్టర్ ఫైనల్‌కు చేరిన 8 టీములను, పాయింట్లు పట్టిక ఆధారంగా విభజించి క్వార్టర్ ఫైనల్‌ను గురువారం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు మొదటి క్వాలిఫై మ్యాచ్ జార్ఖండ్-పంజాబ్ జట్ల మధ్య ఆట హోరా హోరీగా జరిగింది. ఫస్టాఫ్‌లో జార్ఖండ్ మొదటి గోలు వేసి ఆధిక్యాన్ని పొంది పంజాబ్ టీం ప్రత్యర్థి టీమును ఒత్తిడిలోకి నెట్టింది. పంజాబ్ జట్టు కూడా జార్ఖండ్‌కు గట్టిగానే



మహారాష్ట్ర- ఒడిశా జట్ల మధ్య మ్యాచ్ సన్నివేశం

ప్రతిఘటించినప్పటికీ జార్ఖండ్ చివరివరకు పంజాబ్ టీముకు అవకాశం ఇవ్వకుండా రెండు గోల్స్ సాధించి మొదటి సెమీస్‌కు అర్హత సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అల్బిలా రాణి నిలిచింది.

- రెండవ క్వార్టర్స్‌కు మధ్యప్రదేశ్- కర్ణాటక జట్లు నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డాయి. మధ్యప్రదేశ్ గోల్స్ మీద గోల్స్ వేసుకుంటూ కర్ణాటక జట్టుకు అవకాశం ఇవ్వకుండా 6 గోల్స్ వేసి విజయం సాధించింది. కర్ణాటక క్వార్టర్‌సలో ఒక గోల్ కూడా సాధించకుండా ఇంటి బాట పట్టింది .రెండో సెమీస్‌కు మధ్యప్రదేశ్ అర్హత సాధించగా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అంజలి గౌతమ్ నిలిచింది.

- హోరా హెూరీగా సాగిన థర్డ్ క్వార్టర్స్‌కు మహారాష్ట్ర - ఒడిశా జట్లు ఫస్ట్ ఆఫ్‌లో రెండు టీంలు ఒక గోల్ కూడా సాధించలేదు. సెకండ్ ఆఫ్‌లో మహారాష్ట్ర వచ్చిన పెనాల్టీ కార్నర్ సద్వినియోగం చేసుకుని గోల్ సాధించి 1-0 ఆదిత్యంలోకి వెళ్లగా, మ్యాచ్ చివరి నిమిషంలో ఒడిశా గోల్ కొట్టి స్కోర్ బోర్డును సమానం చేసింది. అయితే మ్యాచ్ సమయం ముగిసిపోవడంతో, రెండు జట్లు స్కోరు సమంగా ఉండడంతో పెనాల్టీ కార్నర్ వైపు మ్యాచ్ దారి తీయగా 4-5 ఒక గోల్ తేడాతో మహారాష్ట్ర విజయం సాధించింది. మ్యాచ్ ఆద్యంతం ఆకట్టుకున్న మహారాష్ట్ర గోల్‌కీపర్ సుస్మిత పాటిల్ ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అందుకుంది.

- బెంగాల్ - హర్యానా జట్ల మధ్య లాస్ట్ క్వార్టర్స్‌లో జరిగింది. హర్యానా జట్టు బెంగాల్ జట్టుకు అవకాశం ఇవ్వకుండా 5గోల్స్ వేసి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ హర్యానా జట్టు దేవిక సేన్ అందుకుంది. క్వాటర్స్‌లో విజయం సాధించిన నాలుగు జట్లు ఈ నెల 25న సెమీ ఫైనల్స్‌లో తలపడతాయని, వీరిలో గెలుపు జట్లకు ఈ నెల 26న ఫైనల్స్ జరుగుతుందని నిర్వాహకులు రవిరాజు తెలిపారు.

# దుర్గాడ ఎంపిటిసి పదవికి జ్యోతుల రాజీనామా



జడ్‌పి సిఇఒకు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న జ్యోతుల

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల పరిధిలోని దుర్గాడ గ్రామం ఎంపిటిసి-3 జ్యోతుల శ్రీనువాసు తన పదవికి రాజీనామా చేశారు. గురువారం ఆయన జడ్‌పి సిఇఒ ఎన్.వి.వి.సత్యనారాయణను కలిసి తన రాజీనామా లేఖను అందజేశారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మీడియాతో మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే వ్యక్తులు వైకాపా నాయకులకు అవసరం లేదని, కేవలం నియోజక వర్గ ప్రజాప్రదినిధి భజన చేసేవారనీ మాత్రమే గుర్తిస్తారనీ ఈ విధమైన గుర్తింపు తనకు అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం తన సొంత నిధులు సుమారు రూ.రెండు కోట్లు ఖర్చు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. తనకు పెరుగుతున్న ఆదరణ జీర్ణించుకోలేని సొంత పార్టీ నాయకులే తనకు విరుద్ధంగా వ్యవహరించడం దానిలో భాగంగానే ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాల సమాచారం ఇవ్వక పోవడం, గృహసారథులు, సచివాలయం కన్వీనర్ల నియామకాల్లో తన ప్రమేయం గానీ సలహాలు గానీ పట్టించు కాకుండా అసలు తాను ప్రజా ప్రతినిధిని అనే విషయం పరిగణనలోకి తీసు కోని సందర్భంలో తాను తన పదవికి రాజీ నామా చేయడమే ఉత్తమం అని భావించి గ్రామ ప్రజల నిర్ణయం తీసుకునట్టు తెలిపారు.



## యానాం వార్తలు

### రాష్ట్ర స్థాయి పోటీలకు యానాం క్రీడాకారులు



ఎంపికైన క్రీడాకారులు

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపిక అయినట్టు అసోసియేషన్ సెక్రటరీ చింతా వెంకన్న, కోచ్ పబ్బినీడి శేఖర్ తెలిపారు. బాలుర విభాగంలో ఆకాల వంశీ, గంధం రాజేష్, వర్మ, బాబి, ఎంపికయ్యారన్నారు. బాలికల విభాగంలో బత్తిన నీలిమ, పి.మనీషా, సూర్య తేజశ్వనీలు ఎంపికైయ్యారని పుదుచ్చేరిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులు పుదుచ్చేరి వెళ్లడానికి గాను ప్రయాణ ఖర్చులకు సంబంధించి స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పొలిమార సత్యనారాయణ,వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న కలిసి రూ.ఎనిమిది వేల సమకూర్చినట్టు వారు తెలిపారు.

### బాలల సమస్యలపై గ్రామ కమిటీల ఏర్పాటు

బాలల సమస్యల పరిష్కారానికి యానాం ప్రాంతంలోని ఆయా గ్రామాలలో గ్రామకమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక ఓల్డ్ రాజీవ్ నగర్‌లో విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఆయా గ్రామాల్లో కమిటీల ద్వారా గుర్తించిన బాలల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు వంటి అంశాలలో బాలలను ఏవిధంగా రక్షించాలో వివరించారు. సమావేశంలో ఐసిడిఎస్ సిబ్బంది మంగ, ఏఎన్ఎం లలిత, ఆశావర్కర్ రాణి, గ్రామ పెద్దలు, మహిళా సంఘం సభ్యులు, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

### పుష్పక వాహనంపై ఊరేగిన మీసాల వెంకన్న

యానాంలో శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవా లలో భాగంగా మీసాల వెంకన్న గురువారం రాత్రి సింగంశెట్టి లక్ష్మీ కుమారి వారి కుమారుల ఆధ్వర్యంలో పుష్పక వాహనంపై స్వామి ఊరేగింపు జరిపారు. తొలుత పుష్పక వాహనం వద్ద ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్‌ఏఓ మునిస్వామి, డీటీ సత్యనారాయణ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

### బాధితులకు సాయం

ప్రజాశక్తి - కోటనందూరు

ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పాత కొట్టం దళిత కాలనీలో దడాల రాజేశ్వరి కుటుంబానికి గురువారం నాసా, దళిత ప్రగతి ఐక్య సంఘం ఆధ్వర్యంలో గృహోపకరణ సామాగ్రి, నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో దళిత ప్రగతి ఐక్య సంఘం మండల అధ్యక్షుడు కడితి నూకరాజు, మాజీ సర్పంచ్ తోలం రాజులు, ముక్కుడుపల్లి బాబురావు, నాసా సిబ్బంది మూర్తి తాటిపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు

### గ్యాస్ డెలివరీకి ఛార్జీలు చెల్లించక్కర్లేదు

పెద్దాపురం : గ్యాస్ డెలివరీ కి సంబంధించి వినియోగదారులు ఎటువంటి అదనపు చార్జీలు చెల్లించనవసరం లేదని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణ మూర్తి తెలిపారు. గురువారం జె.తిమ్మాపురం గ్రామ సచివాలయంలో వినియోగదారుల చట్టం- 2019పై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్యాస్ డెలివరీకి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నట్లు తనకు తెలిసిందని, 5 కిలోమీటర్లు లోపులో అదనపు చార్జీలు చెల్లించనవసరం లేదన్నారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు, ప్రజలకు వినియోగ దారుల చట్టంపై అవగాహన కల్పించారు. సదస్సులో పంచాయతీ కార్యదర్శి ఎండి సుభాని, సచివాలయం సిబ్బంది, వినియోగదారుల సంఘం సభ్యులు కెవివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కిసాన్ కార్డులతో గిట్టుబాటు ధర

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కిసాన్ కార్డుల ద్వారా రైతులు పంటను దళారి వ్యవస్థ లేకుండా కిట్టుబాటు ధరకు దేశంలో ఎక్కడైనా నేరుగా అమ్ముకునే విధంగా అవకాశం కల్పిస్తుం దని అగ్రికల్చర్ ఏడి దుర్గాదేవి తెలిపారు. గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో రైతు వేదిక పేరుతో నిర్వహించిన కిసాన్ సభ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ ఏడి దుర్గాదేవి, ఢిల్లీ నుంచి వచ్చిన నితిన్ బక్షి, రష్మీ, అమిత్‌లు మాట్లాడుతూ కిసాన్ కార్డు ద్వారా రైతులు పొందే లబ్ధి వివరించారు. కిసాన్ కార్డులు పొందడం, రైతుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల, దేశంలో పండించే రైతును మద్దతు ధర ఎక్కడ వస్తే అక్కడ అమ్ముకునే వీలు ఉంటుందన్నారు. ఈ కార్డులు ఆర్బికే కేంద్రాలలో రైతులకు నేరుగా అందిస్తారని తెలిపారు.

### యూజర్ ఛార్జీలపై దృష్టి పెట్టాలి

**- వసూళ్ల కోసం ప్రత్యేక బృందాలు**

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వాణిజ్య సముదాయాల నుంచి వసూలు కావలసిన యూజర్ చార్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సాయంత్రం శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమీక్షించారు. గహ సముదాయాల యూజర్ చార్జీలు కొంత మేరకు బాగానే వసూలు అవుతున్నప్పటికే వాణిజ్య సముదాయాల నుంచి బకాయిలు పేరుకు పోయా యన్నారు. నెలాఖరులోపు బకా యిలు వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### విద్యారంగ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-గోకవరం

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తోందని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. గురువారం గోకవరం సంజీవయ్య నగర్‌లోని కెవిఎస్ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవంలో చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కోళ్ల వీరాస్వామి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాలలో ప్రథమ బహుమతులు సాధించిన విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. అనంతరం ఎంఎల్‌ఎ చంటిబాబు మాట్లాడుతూ విద్యారంగ అభివద్ధికి ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద వంటి సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక పథకాలతో మహిళా సాధికారత సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రెడ్డిబాబు, ప్రిన్సిపల్ కెవిఎస్.ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, చింతల అనిల్ కుమార్, కర్రి సూరారెడ్డి, బదిరెడ్డి అప్పన్నదొర, తోలేటి రామ్‌ప్రసాద్, పులపర్తి బుజ్జి, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

### 120 మందికి కంటి వైద్య పరీక్షలు

పెరవలి : మండలంలోని కానూరులో గురువారం సాయిబాబా గుడి వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు చేశారు. బూరుగుపల్లి రాజు ఆర్థిక సాయంతో, పాలకొల్లు రాధా రమణ లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. 20 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని శిబిరం నిర్వాహకులు బూరుగుపల్లి రాజు అన్నారు. 45 మందికి కళ్లజోళ్లు అవసరం అని గుర్తించామని వారికి మాజీ సర్పంచ్ అంబటి బ్రహ్మయ్య గ్రామస్తులు సహకారంతో ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బావన మధుపూర్ణచందు, కానూరు అభివద్ధి కమిటీ సభ్యులు అనపర్తి సత్తిపండు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అరిగెల అరుణకుమారి, శిరిగినీడి శేషగిరిరావు, ఉదయభాస్కరరావు, అడపా బాలసుబ్రమణ్యం, సీతారాముడు, సురేష్ పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధితులకు సాయం

**ఉప్పలగుప్తం:** విలసవిల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిర్వాసితులైన చేనేత కార్మికులు బాసిన శ్రీనివాస్, మువ్వల మహాలక్ష్మి కుటుంబాలకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, వైసిపి నాయకులు కుంచే రమణారావు గురువారం సాయం అందించారు. బాధిత రెండు కుటుంబాలకు వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, దుస్తులను అందించారు. సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు కె.అర్జునరావు, పి.రాజేష్, టి.రాజ్‌కుమార్, కె.అర్జున్, పి.జాన్, జి.పండు, ఎన్.రాజ్‌కుమార్, పి.మురళి పాల్గొన్నారు.

## అదానీకి సంపద దోచి పెడుతున్న మోదీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రధాని నరేంద్ర మోదీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని గౌతమ్ అదానీకి దేశ సంపదను దోచిపెడుతున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. కృష్ణనగర్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో పిసిసి సభ్యుడు బాలేపల్లి మురళీధర్, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోడ వెంకట్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఎస్.మార్టిన్ లూథర్ మాట్లాడారు. మోదీ తప్పు చేయకపోతే రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నట్టు జాయింట్ పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి విచారణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. దేశ ప్రజందరికీ క్విడ్ ప్రోకో అన్నదే ఇప్పటివరకు తెలుసని ఇప్పుడు మోదీ క్రోనీ కేపిటలిజంను కూడా పరిచయం చేశారని విమర్శించారు. ఇతర దేశాలు, స్విస్ బ్యాంకుల్లో దాచిన నల్లధనాన్ని తెచ్చి రూ.15 లక్షల చొప్పున ప్రజల ఖాతాల్లో జమ చేస్తానని వాగ్దానం చేసిన మోదీ అన్ని మర్చిపోయి దేశ సంపదను బడా పారిశ్రామిక వేత్త ఆదానీకి దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కుబేరుల జాబితాలో 609వ స్థానంలో ఉన్న అదానీ దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు 2వ స్థానానికి ఎలా చేరుకున్నారని ప్రశ్నించారు. మోదీకి, అదానీకి మధ్య ఉన్న సంబంధాలన నిగ్గు తేల్చేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అనపర్తి ఇన్‌చార్జ్ డాక్టర్ వడయార్, పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు, నాయకులు కిశోర్‌కుమార్ జైన్, ఆకుల సూర్య భాగ్యలక్ష్మి, చింతాడ వెంకటేశ్వరరావు, నలబాటి శ్యామ్, చామర్తి లీలావతి, ఇజ్జరౌతు విజయలక్ష్మి, గట్టి నవ తారకేష్, బాలాజీ శర్మ, బత్తిన చంద్రరావు, బండారు వెంకన్న, దాసి ప్రవీణ్, రాజు, డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగుపై అవగాహన

ఉండ్రాజవరం : ప్రకృతి వ్యవసాయ విధానంలో కోతకి 15 రోజుల ముందు రైతులు వరి చేనులో నవధాన్యాలు వెయ్యాలని గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవధాన్యాలు సాగు చేద్దాం, ప్రకతిని సారవంతం చేద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకటరావు, సొసైటీ అధ్యక్షులు పి.సుబ్బారావు, విశ్వేశ్వరరావు, అశోక్, హరీష, మహేష్, సబ్ డివిజనల్ యాంకర్ భవాని పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పారిశుధ్యం నిర్వహణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ తెలిపారు. గురువారం పిహెచ్‌సి పరిధిలోని దమ్మెన్నులో తణుకు సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు క్షేత్ర స్థాయి సిబ్బందితో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు డ్రైన్లలో చెత్త వేయవద్దని, పరిసరాల శుభ్రత విషయంలో ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సూచనలను అందరూ పాటించాలని కోరారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆరోగ్య కార్యక్రమాల అమలు, సత్ఫలితాలు సాధన సాధ్యమన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ వెంకటరాజు, రమ్య, నాగమణి, హెల్త్ అసిస్టెంట్స్ సీతయ్య, శ్రీనివాస్, తాతాజీ, ఆశా కార్యకర్తల సంతోషి, జ్యోత్స్న పాల్గొన్నారు.

### రీ సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్లలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆర్‌డిఒ ఎం.ముక్కంటి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవాకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి నాయకులు దంగేటి బాపనయ్య, జె.మాణిక్యం, జిలగం వెంకన్న, ఇన్‌ఛార్జి తహశీల్దార్ జెడి.కిషోర్‌బాబు, ఇఒపిఆర్‌డి రాజ్‌కుమార్, మండల సర్వేయర్ వెంకటశివ, ఎపిఒ ప్రసాద్ పాల్గొన్నారు.

### గోడ పత్రిక ఆవిష్కరణ

**రావులపాలెం :** కొత్తపేట మండల పలివెలలోని ఉమాకొప్పులింగేశ్వరస్వామి కళ్యాణోత్సవాల పోస్టర్‌ను ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 16 నుంచి 21 వరకు ఈ కల్యాణోత్సవాలు జరుగనున్నాయి. రావులపాలెం మండలం గోపాలపురంలోని ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి స్వగృహం వద్ద ఎంఎల్‌ఎ వీటిని ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఉమా కొప్పేశ్వర స్వామి కల్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు.